# తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్), యాదాద్రి భువనగిరి జిల్లా

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ F8, జిల్లా ప్రభుత్వ కార్యాలయాల సముదాయము,యాదాద్రి భువనగిరి జిల్లా

**పత్రికా ప్రకటన** తేది : 15-06-2024

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ దిగువ పేర్కొన్న విభాగాల్లో ఖాళీగా ఉన్న (32) పోస్టులకు పొరుగు సేవల పద్ధతిలో భర్తీ చేయుటకు తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి జిల్లా గారి అనుమతితో దరఖాస్తులు స్వీకరించబడును. కావున జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు https://yadadri.telangana.gov.in/ వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం యందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ కార్యాలయం, రూమ్ నెంబర్ F8, మొదటి అంతస్తు, కలెక్టరేట్ నందు దరఖాస్తును సమర్పించగలరు. (పూర్వము టీం ఆఫీసు నందు లేదా ప్రజావాణి యందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా మళ్లీ వెబ్సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేయవలెను).

పోస్టుల వివరములు మరియు అర్హతలు:

| క్ర.సం | హోదా | ఖాళీల సంఖ్య | అర్హతలు |
|---|---|---|---|
| 1 | డేటా ఎంట్రీ ఆపరేటర్లు | 10 | ఏదైనా డిగ్రీ గ్రాడ్యుయేషన్ మరియు గుర్తింపు పొందిన ఇన్స్టిట్యూట్ నుండి PGDCA సర్టిఫికేట్ |
| 2 | డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ | 4 | పదవ తరగతి ఉత్తీర్ణత మరియు అనాటమీ (డిసెక్షన్ హాల్) లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్ నందు 1 సంవత్సరం అనుభవం |
| 3 | ల్యాబ్ అటెండెంట్స్ | 4 | BSC MLT లేదా DMLT ఉత్తీర్ణత మరియు పారా మెడికల్ బోర్డు యందు రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలి |
| 4 | సబార్డినేట్ స్టాఫ్ | 8 | పదవ తరగతి ఉత్తీర్ణత |
| 5 | రికార్డ్ అసిస్టెంట్స్ | 2 | డిప్లమా ఇన్ మెడికల్ రికార్డ్ మరియు మెడికల్ రికార్డ్ మెయింటెనెన్స్ లో అనుభవం |
| 6 | థియేటర్ అసిస్టెంట్స్ | 4 | పదవ తరగతి ఉత్తీర్ణత మరియు గుర్తింపుపొందిన ఇనిస్టిట్యూట్ నుండి ట్రైనింగ్ సర్టిఫికేట్ |

పై పోస్టులను మెరిట్, మరియు నిర్దేశించిన పోస్టులకు పైన తెలిపిన అర్హతల ఆధారముగా భర్తీ చేయబడును. కావునా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుండి 44 సంవత్సరాల వయస్సు కలిగి పై అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు పైన తెలిపిన అన్ని విద్యార్హతలకు సంబందించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, నాల్గవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు జతపరచి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయము నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్) కార్యాలయములో 18-06-2024 నుండి 22-06-2024 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించగలరు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చినవి స్వీకరించబడవు. పూర్తి వివరాలకు టీం ఆఫీస్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు లేదా https://yadadri.telangana.gov.in/ సంప్రదించగలరు.

BSS
15/06/24

మెంబర్ సెక్రటరీ, టీమ్
యాదాద్రి భువనగిరి జిల్లా

దీని ప్రతి:

శ్రీయుత జిల్లా పౌర సమాచార అధికారి గారికి అన్ని ప్రముఖ దినపత్రికలలో తేది 17.06.2024 ప్రచురణ నిమిత్తము కోరనైనది.

CS CamScanner